




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 20, జూలై, 2025

# ఎంపిక "హస్త" వ్యస్తం

- అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు
- ఒకే కుటుంబంలో ముగ్గురు లబ్దిదారులు
- ఎంపికలో చక్రం తిప్పిన ఛోటా నాయకులు
- కబోది కమిటీలు
- ఖంగుతిన్న పాత కాంగ్రెస్ నాయకులు
- ప్రకటలనకే పరిమితమైన ప్రతిపక్షం

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- పేదవాడి పక్కా ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కబోది కమిటీల పక్షపాత వైఖరితో అర్హులకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.చర్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికలో పలు అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది.పక్కాఇల్లు ఉన్నవారికి,ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు నలుగురిని అర్హులుగా ఎంపిక చేయడం పట్ల పక్కా ఇల్లు లేని పేద ప్రజలు మండిపడుతున్నారు.చర్ల మేజర్ పంచాయతీలో మొదటి విడతగా ఇచ్చిన 69 ఇళ్ళ లబ్ధిదారుల జాబితాను చూస్తే విస్తుపోక మానరని మేజర్ పంచాయతీ ప్రజలు అంటున్నారు. 69 మందిలో చాలామంది అనర్హులే అవడం గమనార్హమని వారంటున్నారు.జాబితాను తయారు చేసే క్రమంలో ఇందిరమ్మ కమిటీలు కళ్ళులేని కబోది కమిటీలుగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2లో



# ప్రజాసేవలో లయన్స్ క్లబ్

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు శ్రామికులకు అన్నప్రసాద కార్యక్రమం
- ఆకలి చావులు ఉండకూడదని లయన్స్ క్లబ్ ధ్యేయం , లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కసుకుర్తి జగదీష్

ఖమ్మం వైద్య విభాగం సూర్య : ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ వరదయ్య నగర్ లో శనివారం లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేదలకు, కష్టజీవులకు, శ్రామికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబు, జోన్ చైర్మన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి, లయన్ కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, డాక్టర్ డి పి సి రావు, వి వెంకయ్య, వి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ కే జగదీష్ బాబు, డా.బీఎస్ రావు తదితర ప్రముఖులు మాట్లాడుతూ.... అన్నదానం మహాదానం అన్నారు.

2లో



## తెలంగాణను అప్పుల కుప్పగా చేసింది

# మీరు కాదా..

- మా జిల్లా కార్యకర్తలు చాలు నిన్ను తరిమి తరిమి కొట్టడానికి
- మా జిల్లా మంత్రుల రాజకీయ అనుభవం అంత లేదు నీ వయస్సు
- ఖమ్మం జిల్లా అభివృద్ధిని సర్వనాశనం చేసింది మీరు కాదా
- ప్రెస్ మీట్‌లో కేసిఆర్, కేటీఆర్ పై హాట్ కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

7లో

## అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం

రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్

2లో





4లో

## సజీవ సంస్కృతికి నిలయంగా ట్రైబల్ మ్యూజియం

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

# ఎంపిక "హస్త"వ్యస్తం

మొదటి పేజీ తరువాయి

పూరి గుడిసెల్లో, రేపోమాపో కూలిపోబోయే ఇళ్ళలో నివసిస్తున్న నిరుపేదలు కమిటీ సభ్యుల కళ్ళకు కనబడకపోవడం చాలా దుర్మార్గమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ నగర్,సిఆర్ కాలనీ,విజయ కాలనీలలో పక్కా ఇల్లు లేక నిరుపేదలు నానా ఇబ్బందులు పడుతుంటే ఛోటా నేతల కుటుంబంలాలో ముగ్గురు నలుగురిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు ఛోటా నాయకులు చక్రం తిప్పినట్టుగా తెలుస్తోంది. డాబా ఇల్లు ఉన్న ఛోటా నాయకులకు కూడా ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో మొదటి జాబితాలో ఇల్లు రావడం విడ్డూరమని ప్రజలు చర్చించుకుంటున్నారు. అనర్హులకు సంక్షేమ పథకాన్ని కట్టబెట్టడంలో కాసులు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఛోటా నాయకులు అనర్హుల నుంచి ముప్పైవేల రూపాయల డబ్బులు తీసుకుని వారికి మొదటి జాబితాలో పేరు రావడానికి స్థానిక ఎమ్మెల్యేకు మాయ మాటలు చెప్పి తమ పని కానిచ్చారని సమాచారం.

### పాత్రికేయులకు రిక్త "హస్తం"

చర్ల మండలంలో మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన.......చేస్తున్న ఒక సీనియర్ పాత్రికేయుడికి కూడా ఇందిరమ్మ ఇళ్ళ మొదటి జాబితాలో స్థానం లేకపోవడం అత్యంత దారుణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అద్దె ఇంటిలో ఉంటున్న ఆ పాత్రికేయుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కనబడలేదా అనే ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలు కమిటీల దృష్టి నుంచి దూరమవడం శోచనీయమని, నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమస్యలను తన కలంతో వార్తలుగా మలిచి ప్రజల పక్షాన పోరాడే పేద జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించకపోవడం దారుణమని సీనియర్ కాంగ్రెస్ నాయకులే అనుకుంటున్నట్లు వినికిడి.

### ఖంగుతిన్న కాంగ్రెస్ నాయకులు

చర్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన నిరుపేదల జాబితాను కొందరు "కొత్త" కాంగ్రెస్ నాయకులే తయారుచేసి నియోజకవర్గ ఎమ్మెల్యేకు మాయమాటలు చెప్పి తాము ప్రతిపాదించిన జాబితానే తుది జాబితాగా ప్రకటించేలా చేయడంతో ఆదినుండి పార్టీలో ఉన్న పాత కాంగ్రెస్ నాయకులు ఖంగు తిన్నారు. కనీసం తమను సంప్రదించకుండా కొత్త కాంగ్రెస్ నాయకులు తయారు చేసిన జాబితా వల్ల అసలైన పేదలకు అన్యాయం జరిగిందని దీనివల్ల పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని వారు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. పాత కొత్త కాంగ్రెస్ నాయకులను అందరినీ కలుపుకోవలసిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలుపోతూ ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వలస వచ్చిన నాయకులకే పెద్దపీట వేస్తూ వారు సూచించిన వ్యక్తుల పేర్లతోనే తుది జాబితాలు ప్రకటిస్తున్నారని పాత కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారని తెలుస్తోంది. తమకు ప్రాధాన్యత ఇవ్వని వారి వద్ద ఉండడం కంటే వేరే పార్టీలో చేరటమే మేలు అని యోచిస్తున్నట్లుగా వినికిడి. ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో జరిగిన అవకతవకల వల్ల చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో పెను తుఫాన్ రేగనుందని చెప్పవచ్చు.

### ప్రకటనలకే పరిమితమైన ప్రతిపక్షం

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో కొందరు కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెట్టారని బిఆర్ఎస్, సిపిఎం, న్యూ డెమొక్రసీ పార్టీల నాయకులు గత కొన్ని రోజులుగా పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. కానీ అర్హులైన పేదలకు న్యాయం జరిగే విధంగా క్షేత్రస్థాయిలో వారు ఏ కార్యక్రమంలో చేపట్టడం లేదు. ఈ కారణం వల్ల ప్రతిపక్షం ప్రకటనలకే పరిమితం అయ్యిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ మినహా మిగతా అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పరిచి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తే నిజమైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మండలంలో ప్రతీ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగినట్లు సమాచారం. ఆ వివరాలు రేపటి సూర్య దినపత్రికలో చదవండి.

# ప్రజాసేవలో లయన్స్ క్లబ్

మొదటి పేజీ తరువాయి



సమాజంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రపంచంలో ఎవరూ ఆకలి చావులకు గురి కాకూడదని లయన్స్ క్లబ్ భావిస్తుందన్నారు. అందుకే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయడం ఒక ప్రధాన కర్తవ్యం గా భావిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం ఎదుటివారిని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నదే లయన్స్ క్లబ్ ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. పేదలకు అన్నదానం చేయడం తమకు ఎంతో ఆనందం కలిగించిందని వారు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి లయన్స్ క్లబ్ సేవలను ప్రజలకు చేరువ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలువురు పాల్గొన్నారు.

# ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొమరారం పాఠశాల పూర్వ విద్యార్థులు

## విద్యార్థులను సన్మానించి అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమరారంలో పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో పదవతరగతి వరకు చదివి జాతీయ ప్రవేశ పరీక్ష అయిన ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన అభినందన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాడిపల్లి సుధాకర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కొమరారం పాఠశాలలో చదివి ఐఐటీ పరీక్షలో ప్రతిభ కనబరిచినవారిలో విద్యార్థులు గుగులోత్ రామ్ కుమార్, గుగులోత్ ప్రశాంత్, భానోత్ గౌతమ్, జరుప్లా బలరాం నాయక్ లు ఉన్నారు. తొలుతగా విద్యార్థులు మాట్లాడుతూ కొమరారం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్, గణితంలో ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో సెలవులో జూమ్ క్లాసులు, నిర్వహించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, ఫిజిక్స్ లో మెలకువలు తమకెంతో ఉపయోగపడ్డాయని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ఐఐటీలో మా పాఠశాల విద్యార్థులు సీట్లు సాధించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్వహణ మ్యూజియంలో కీలకపాత్ర ఉన్నదని చెప్పారు. రామ్ కుమార్, గౌతమ్ విద్యార్థులు కరోనా కాలంలో కూడా జూమ్ క్లాస్ ద్వారా క్రమం తప్పకుండా మ్యాథ్స్, సైన్స్ నేర్చుకోవడం చదువు పట్ల వారి అంకితభావానికి నిదర్శనమన్నారు. ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా పదవ తరగతిలో పది జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ప్రశాంత్ ఐఐటీలో సీటు సాధించి తమ గ్రామానికి గర్వకారణం అయ్యాడని తల్లిదండ్రులు పేర్కొన్నారు. బలరాం పదవ తరగతి వరకు తెలుగు మీడియంలో చదివి ఇంటర్లో ఇంగ్లీష్ మీడియంలో పట్టుదల, క్రమశిక్షణతో రాణించి ఐఐటీ మెయిన్స్ ద్వారా కొట్టాయంలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించడం విశేషమన్నారు. కొమరారం చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ విద్యార్దులు సాధించిన ఘనత తమ పాఠశాలకు, వారి తల్లితండ్రులకు ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్దులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెచ్చెం సుధాకర్ తో పాటు ఉపాధ్యాయులు రాంబాబు, ప్రభుసింగ్, దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, లింగ, విజయకుమారి, సత్యనారాయణ, రాజా, త్రివేణి, వీరు, నరసింహరావు, భీమా, నవత, భాస్కరరావు, ఉపేంద్రయ్య, ప్రసాద్, నేహా, ఎస్కే మునీర్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనదని, ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు. అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద్, సుమన్, కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ, శ్రీనివాస్, మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చినమాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కనకయ్య

## కొమరారంలో నూతన ఎరువుల విక్రయకేంద్రం ప్రారంభం

## ఇల్లందు ప్రాంత రైతులకు సరిపడా యూరియా ఉంది

## ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం వ్యవసాయశాఖ అధికారులతో కలిసి కొమరారం గ్రామంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ఏఎంసీ చైర్మెన్ బానోత్ రాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మార్కెట్లో రైతుల రద్ధి దృష్ట్యా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నూతన విక్రయకేంద్రాలకు ఎమ్మెల్యే కనకయ్య శ్రీకారం చుట్టారన్నారు. మర్రిగూడెం, పొలారం, పొచారం, బోయితండా, మాణిక్యారం, మామిడిగూడెం గ్రామాల రైతులకు కొమరారం కేంద్రంగా వ్యవసాశాఖ అధికారులు యూరియా విక్రయిస్తారని తెలియజేశారు. రాజకీయంగా కనుమరుగు అయ్యే బీఆర్ఎస్ పార్టీ బూటకపు మాటలు నమ్మి రైతులెవరూ ఆందోళనకు గురికావొద్దన్నారు. ఇల్లందు ప్రాంత రైతులకు సరిపడేంత యూరియా అందుబాటులో ఉన్నదనీ రైతులు అధైర్యపడవద్దని మార్కెట్ ఛైర్మెన్ రాంబాబు సూచించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి,రైతులను పావుల్లా వడుకుందాం అని బీఆర్ఎస్ వాళ్ళు చుస్తున్నారనీ బీఆర్ఎస్ అంటే బురద రాజకీయాల సమితి అని విమర్శించారు. మీ పాలనలో రైతుల గురించి పట్టించుకోకపోవడమే మీఓటమికి ప్రధాన కారణం అని గుర్తుంచుకోవాలని ఇలాంటి లేనిపోని అపోహలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతులకు ఇచ్చినమాట నెరవేరుస్తూ నేడు కొమరారం గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఎరువుల విక్రయ కేంద్రాలకు శ్రీకారం చుట్టారనీ ఇది నిజంగా హర్షణీయం అన్నారు. వ్యవసాయం దండగ కాదని వ్యవసాయం అంటే పండగ అనేలా రైతును రాజు చేయడం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం పాటుపడుతోందని ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, డైరెక్టర్లు కిన్నెర నర్సయ్య, రమేష్, నిర్మల, బండారి వెంకన్న, ఆత్మకమిటి డైరెక్టర్స్ పుప్పాల ఉపేందర్, మచ్చా రమేష్, డీసీసీ డైరెక్టర్ జనగం కోటయ్య, నాయకులు చెన్నూరి క్రిష్ణ, చెన్నూరి శ్రీను, ధారవత్ చంద్రశేఖర్, వ్యవసాయశాఖ అధికారులు డీఈఓ బాబురావు, ఏడీఈ లాల్ చంద్, ఏఓ సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో బోనాల జాతర



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో ఆశాడం బోనాల జాతరను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చిన్నారులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొనియాడుతూ, పోతురాజుల వేషాధారణ, శివసత్తుల పూనకాలతో పాటు బోనాలు నెత్తిన మోస్తూ సాంప్రదాయ దుస్తులలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ.కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ మూర్తి.వి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఉత్పత్తుల ప్రదర్శన





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని స్ట్రీట్ వెండింగ్ జోన్ నందు శనివారం స్టాల్స్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ హాజరై మహిళా సంఘాలచే ఏర్పాటు చేయబడిన ఉత్పత్తులను స్వయంగా పరిశీలించి అభినందించారు. ప్రతి స్టాల్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఈ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావళి, టీఎంసీ కోఆర్డినేటర్ నాగయ్య, నాసర్, నాగమణి, మహిళాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**పాల్వంచ సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,పాల్వంచ సీఐ సతీష్,అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు

### మొదటి కాన్పులో ఆపరేషన్ అయిన గర్భిణికి రెండవ కాన్పు నార్మల్ డెలివరీ చేసిన సిబ్బంది



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** మొదటి కాన్పు సిజేరియన్ కాగా రెండో కాన్పు అతి చాకచౌక్యంగా నార్మల్ డెలివరీ చేసిన ఇల్లందు వైద్య సిబ్బంది సేవలను పలువురు కొనియాడుతున్నారు. వివరాలలోకి వెళ్తే కరకగూడెం మండలం మద్దెలగూడెంకి చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లు ఇల్లందు మండలం సుదిమల్లకి వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో లో శనివారం ఉదయం పది గంటలకు చేరారు. ఆమెను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి మగ బిడ్డకి పురుడు పోశారు. అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు,వైద్య సిబ్బంది చొరవ చూపడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారు కానీ ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయినా కూడా రెండో కాన్పు సుఖప్రసవం, నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. నిబద్ధత తో చొరవ తీసుకుని నార్మల్ డెలివరీకి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ ఆఫీసర్ అనూషని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలి





### బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్న్యూస్)–** భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం కొత్తగూడెం క్లబ్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యశాలలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా చేసుకుని పనిచేయాల్సిందిగా దిశా నిర్దేశం చేసారు. గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పథకాలను ప్రచార అస్త్రంగా వినియోగించుకొని, ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ ముందుకెళ్లాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వపు 420 వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేయటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యశాలలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీవీకే మనోహర్, జంపన సీతారామరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, కుంజా ధర్మ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు విద్యసాగర్, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత





### రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ రెడ్డి పాలన

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఉద్యమనేత దిండిగల

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఉద్యమనేత దిండిగల ఆరోపించారు. శనివారం ఇల్లందు నియోజకవర్గంలో రైతులు యూరియా కొరతతో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియనాయక్, భారత రాష్ట్రసమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఇల్లందు నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు మార్కెట్ యార్డులోని యూరియా కేంద్రానికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, మహిళా రైతులతో మాట్లాడి యూరియా కొరతతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతులకు సక్రమంగా యూరియా అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఇల్లందు ఏడిఏ లాల్ చందు, మండల వ్యవసాయశాఖ అధికారి సతీష్ లకు వినతిపత్రాన్ని అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నేడు రైతులు పడుతున్న ఇబ్బందిని చూస్తుంటే ఆనాడు 1975వ సంవత్సరంలో ఇందిరమ్మ పరిపాలనలో ఏర్పాటైన ఎమర్జెన్సీ పాలన గుర్తుకు వస్తుందన్నారు. కేంద్రంతో చర్చించి యూరియా తీసుకొని రావడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి ఎన్నోసార్లు వెళ్లినాకూడా కనీసం రైతులకు యూరియాని తెప్పించి అందుబాటులో ఉంచలేని పరిస్థితిలో నేటి కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక ఎకరాకు కేవలం నాలుగు బస్తాల కంటే ఎక్కువ యూరియాను అందిస్తే అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రైతన్నలకు మళ్ళీ ఎరువుల కరువు తెచ్చిందని సరఫరాలో చేతులెత్తేయడంతోపాటు యూరియా కోసం మహిళలు తెల్లవారుజామున వచ్చి కేంద్రాల వద్ద ఎదురుచూడడంతో పాటు క్యూలైన్లో చెప్పులు, కుస్తీలు చూస్తుంటే నిజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వెనకటి రోజులు తీసుకువచ్చిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో ముందే ఏర్పాట్లు చేసి ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతన్నలు పడ్డ గోసకు చరమగీతం పాడిన తొలి సీఎం కేసీఆర్ అని వారు గుర్తుచేశారు. ఎప్పటికైనా తెలంగాణ రైతుల పక్షాన నిలబడ్డ ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది గులాబీ ప్రభుత్వమేనని, కెసిఆర్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు బొమ్మర్ల వరప్రసాద్, ఆంతోటిఅచ్చయ్య, లక్ష్మణ్ నాయక్, శీలం రమేష్, తాత గణేష్, పట్టణ ముఖ్యనాయకులు, కీలక నేతలు, మహిళా, యూత్ విభాగం, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు క్యాంప్ సిపిఐ నూతన కమిటీ ఎన్నిక



### ప్రధాన కార్యదర్శిగా అల్లా కొండ కోటి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని బాబు క్యాంప్ శాఖ ను రజబ్ అలీ భవన్ సిపిఐ పార్టీ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులు, బాబు క్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, ఏరియా సీనియర్ నాయకుల సమక్షంలో కమిటీ సభ్యులకు ఎన్నుకోవడం జరిగింది. బాబు క్యాంప్ శాఖకు ప్రధాన కార్యదర్శిగా అల్లా కొండ కోటి, సహాయ కార్యదర్శిగా రేగడి రాము, ఎస్.కె హస్మత్ అలీ. ట్రెజరర్ గా ఎండి బాబ్జి నీ ఎన్నుకున్నారు. మహిళ శాఖ విభాగము లో ప్రధాన కార్యదర్శిగా ఉష బి, సహాయ కార్యదర్శిగా ఆర్ రజని, మాధవి, ట్రెజరర్ గా ఎన్ సౌజన్య ను ఎన్నుకున్నారు. బాబుకి అంశం యూత్ విభాగంలో ప్రెసిడెంట్ గా లక్క మౌళి, వైస్ ప్రెసిడెంట్ గా పుచ్చకాయల గంగాధర్, అష్రాఫ్ లను ఎన్నుకున్నారు. ఎన్నుకున్నావారందరూ సీనియర్ నాయకుల కు ఏరియా పెద్దలకు విధేయతగా ఉంటూ సిపిఐ సిద్ధాంతాలకు లోబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియపరుస్తూ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సజీవ సంస్కృతికి నిలయంగా ట్రైబల్ మ్యూజియం





## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**గుండాల/ఆల్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసి తెగల జీవన విధానాలు సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సమకూర్చడంతో పాటు వారి గోత్రాలు ఇలవేల్పుల చరిత్రను మ్యూజియంలో అందుబాటులో తేవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండలం పెద్దూరు గ్రామంలో ఆదివాసి తెగల గోత్రాలు ఇలవేల్పుల చరిత్రను సేకరిస్తున్న ఆదివాసి బృందం సభ్యులతో ఆయన కలిసి ఇలవేలుపుల గోత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆ గ్రామానికి వచ్చిన ఐటీడీఏ పీవోను కొమరం వారి ఇలవేల్పు కుటుంబాలు సాంప్రదాయపరంగా ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ దేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు సిరి రెక్కల రామక్క ఇలవేల్పు జీవిత చరిత్రను వారి సాంప్రదాయపరంగా పిఒకు వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో గతంలో కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో చూపర్లను ఆకట్టుకునే విధంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియంలో పొందుపరచడం జరిగిందన్నారు. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారిందని, గిరిజనుల ఆనాటి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచడం జరిగిందని,తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నాయని, గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయమానంగా ఉన్నాయన్నారు. సందర్శకుల ఫీడ్బ్యాక్ రిపోర్టు ప్రకారము గిరిజన తెగల అన్ని సాంప్రదాయాలకు సంబంధించి గోత్రాలు ఇలవేల్పులకు సంబంధించిన చరిత్ర కావాలని కోరడంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న అన్ని తెగల గిరిజన వారిని ఒక బృందం రూపంగా పంపి సేకరించడం జరుగుతుందని, వీటిని ఒక పుస్తక రూపంలో ముద్రించి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఆవిష్కరించి మ్యూజియంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.అంతేకాక ఈ ట్రైబల్ మ్యూజియములో లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశామని, ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేసి, గిరిజనులు ఉపయోగిస్తున్నటు వంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు, బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆర్చరీ ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశామని, గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో యాత్రికుల కోసం అందుబాటులో ఉంచామని, ప్రతిరోజు మ్యూజియంకు సందర్శకుల సంఖ్య పెరుగుతూ వస్తుందని, రాబోయే రోజులలో గిరిజనులకు సంబంధించిన అద్భుతమైన కళాఖండాలు సేకరించి మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటిడివో రాధమ్మ, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, వివిధ తెగల ఆదివాసి గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఐదు రోజులు కార్యాచరణ పాటించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) -** స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త,పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు.బుధవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి, పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈనెల 23తేది లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఎస్ఆర్‌కేటి స్కూల్లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు





### భక్తి శ్రద్ధలతో బోనమెత్తిన ఎస్ ఆర్ కే టి చిన్నారులు

### అమ్మవారి వేషధారణతో చిన్నారి శాన్వి సహెూజ్

### నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న పోతురాజులు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -** మున్సిపాలిటీ పరిధిలోని మేధర బస్తి ఎస్ఆర్‌కెటి పాఠశాలలో శనివారం ఆషాడ బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నతనం నుండే విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో మేదర బస్తి ఎస్సార్ కేటి స్కూల్లో చిన్నారులచే దుర్గమ్మ తల్లికి ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్కేజీ ,యూకేజీ మొదలు ప్రీమియం తరగతుల విద్యార్థులు తాము ఆరోగ్యంగా ఉండాలి,చదువులు బాగా రావాలని అమ్మ వారికి బోనమెత్తారు.మట్టి కుండల్లో నైవేద్యాన్ని ఉంచి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించారు.ఎంతోఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు డైరెక్టర్లు ఘనంగా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మిని బొకేతో స్వాగతం పలికి బోనాలు ఎత్తుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్దకు స్కూల్ యజమానులతొ కలిసి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జంట నగరాలైన హైదరాబాద్ సికింద్రాబాద్ లలో బోనాల జాతర అత్యంత పవిత్రంగా జరుగుతుందని అదేవిధంగా ఆషాడ మాసం ఊరురా జరుపుకునే సాంప్రదాయ పండుగ బోనాల పండుగ అని అన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అలాంటి రైతుకు పంటలు బాగా పండి సంతోషంగా జీవించేలా చల్లగా చూడమ్మా అంటూ అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి వేషాధారణలో చిన్నారి శాన్వి సహెూజ్, నృత్య ప్రదర్శనలో పోతురాజులు ఆకర్షణీయంగా నిలిచారు. నర్సరీ నుండి మొదలుకొని పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు టీచర్లు అందరూ కలిసి సంతోషంగా నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం కాపు సీతాలక్ష్మిని ఎస్ఆర్‌కేటి ప్రధానోపాధ్యారాలు డైరెక్టర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేధార్ బస్తి ఎస్సార్ కేటి స్కూల్ డైరెక్టర్స్ కోట్ల రామరాజు, గుగులోత్ హతీరామ్, ప్రిన్సిపాల్ స్వర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో నేడు ఇల్లందులో ఉచిత వైద్య శిబిరం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కిమ్స్ హాస్పిటల్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జగదాంబ సెంటర్) మెయిన్ రోడ్ ఇల్లందులో నేటి ఉదయం 9గంటల నుంచి.మధ్యాహ్నం1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబ డుతుందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కృష్ణ కిషోర్ (కార్డియాలజిస్ట్ ),డాక్టర్. పెద్దిరెడ్డి సుధీంద్ర రెడ్డి . (న్యూరో సర్జన్ ),డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి (ఆర్థోపెడిక్ సర్జన్ ),డాక్టర్ మురకొండ వినోద్ బాబు (నెఫ్రాలజిస్ట్ ),డాక్టర్ వెంకటేష్ రెడ్డి. (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్),డాక్టర్ రంజిత్ రావెళ్ళ (జనరల్ మెడిసిన్) . డాక్టర్ . గారపాటి పునీత్ (యూరాలజిస్ట్ ) విభాగాలు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బిపి ఈసీజీ , టుడిఎకో పరీక్షలు ఉచితంగా చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, వైద్య శిబిరంలో షుగర్ ,బీపీ గుండె, కిడ్నీ వాపు ,తల తిరుగుట తల నొప్పి,కాళ్ల నొప్పులు ,మోకాళ్ళ నొప్పులు, జ్వరం ,దగ్గు జలుబు, యూరిన్లో మంట మొదలైన జబ్బులకు ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకంగా చూడబడునని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఇల్లందు మండల పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు సద్వినియోగం. చేసుకోగలరని కోరారు.

# టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన ఎమ్మెల్యే కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదులోని గాంధీభవన్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇల్లందు నియోజకవర్గ పరిస్థితులను మహేష్ గౌడ్ కు ఎమ్మెల్యే కోరం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బయ్యారం, గార్ల సింగిల్ విండో చైర్మన్ మూలమధుకర్ రెడ్డి, వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్ )-** శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 23 న తెలంగాణ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషన్ ఉత్తర్వుల ప్రకారము అతిథి అధ్యాపకుల నియామకము ఉంటుందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచందర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి సబ్జెక్టుకు ఇంటర్వ్యూ తో పాటుగా డెమో క్లాసు ఉంటుందని డెమో క్లాసు కి ప్రతి ఒక్కరూ సన్నద్ధమై రావాల్సిందిగా కోరారు.వాణిజ్య శాస్త్రములో ఒకటి, అర్థశాస్త్రంలో ఒకటి మరియు రాజనీతి శాస్త్రంలో ఒకటి ఉన్నట్లుగా తెలియజేశారు. ఈ సబ్జెక్టులు బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించునన్నట్లు, అధ్యాపకులు తప్పనిసరిగా తమ వర్జినల్ సర్టిఫికెట్లతో రావాలని, నెట్, సెట్ పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు



## -కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో పర్యటించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులుభట్టి, పొంగులేటి, తుమ్మల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనుచిత వ్యాఖ్యలను పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో కెటిఆర్ దిష్టిబొమ్మని దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ఓర్వలేక కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి, మంత్రులపై మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు చేసిన అభివృద్ధి కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను ఎమ్మెల్యేలను విమర్శించే హక్కు లేదని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విసుగెత్తి తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఓడించిన సంగతి మరిచిపోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరోసారి నోరు జారితే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సహించదని ఇంతకంటే తీవ్ర ప్రణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖబర్దార్ కేటీఆర్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, రాజపోయిన కోటేశ్వరావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, ఈడ కమలాకర్, అన్నపరెడ్డి శ్రీనివాస్, పోతురాజు కిషోర్, దొంతు మాధవరావు, షేక్ భాష, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య, భూక్య ప్రసాద్, ఆదినారాయణ, చిలక బత్తుల చెన్నారావు, సుబ్బారావు, మల్లెల రాజా, వేముల కిరణ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు మరిచిన ప్రభుత్వం ...

### -మహాలక్ష్మి పథకం మహిళలందరికి ఇవ్వాలి-వ్యకాస

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణి(కారేపల్లి జూలై 19) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచి అంతా చేశామని చెప్పుకుం టుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం బక్కలతండాలో వ్యవసాయ కార్మికలతో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి లేని పేదలకు ఇందిరమ్మ అత్మీయ భరోసా రూ.12వేలు, మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ. 2500 ఊసే ఎత్తటం లేదని పెన్షన్ల పెంపు పై ప్రభుత్వం అలోచిస్తున్నట్లు లేదన్నారు. రైతులకు సైతం రూ.2లక్షల రుణమాఫీ అంటూ సగం మందికే ఇచ్చి పూర్తి అయ్యాయని పేర్కొనటం రైతులను మోసగించటమేనన్నారు. యాంత్రాలు, కలుపు మందులతో వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా పోయాయన్నారు. కూలీలకు ఉపాధిపనులు 200 రోజుల కల్పించటం రోజు కూలి రూ. 600 చెల్లించటం ద్వారా భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులను అందించాలన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు బానోత్ శ్రీను, అజ్మీర వినోద్, మాలోత్ బాలు, ముఠామేస్త్రి వాంకుడోత్ పిచ్చమ్మ, శాంతి, లాలమ్మ, బంగారి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దొంగలపై కేసు నమోదు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండలం ముజా హిద్ పురం గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో ఈనెల 15వ తారీఖున మంగళ వారం నాడు తిరుమలాయపాలెం రెవి న్యూ అధికారి మరియు పోలీసులు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక దంపులను స్వాధీనం చేసుకొని మార్కింగ్ చేసిన విషయం విధితమే, అట్టి ఇసుక సుమారుగా 30 ట్రిప్పులు సీజ్ చేయటం జరిగింది. అట్టి ఇసుకను ఈరోజు అనగా 19/07/2025 బహిరంగం వేలం నిర్వహించవలసి ఉన్నది .కానీ అక్కడ రెవెన్యూ డిపార్ట్మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక తెల్లవారేసరికి అంటే శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇసుకను దొంగతనముగా రవాణా చేయుట జరిగినది, ప్రస్తుతము సుమారుగా అక్కడ ఐదు ట్రిప్పుల ఇసుక మాత్రమే ఉన్నది .అట్టి ఇసుకను దొంగిలించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపినారు.

## సంప్రదాయ సైన్స్ మెహిందీ వేడుకలు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ఈరోజు తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో మూడవ శనివారం నో బ్యాగ్ డే ను ఉద్దేశించి బయాలజీ మెహిందీ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ గోరింటాకుతో తమ చేతులపైన వివిధ డిజైన్లను సృష్టించడమే కాక జీవ శాస్త్ర బొమ్మలను సైతం పొందుపరిచినారు వాటిలో ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, మొదలైన అవయవాలు, అమీబా, బ్యాక్టీరియా, స్పైరులిన లాంటి కొన్ని సూక్ష్మజీవుల బొమ్మలు కూడా వారి చేతులలో అందంగా ఇమిడిపోయినాయి ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు విజయ కుమారి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి, శ్యామ్ కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు శోభన, కృష్ణ కళ, విజయలక్ష్మి, శేష ఫణి, గోపమ్మ,హమీద్, నాగేశ్వరరావు,ధనమూర్తి, ప్రసాద్, హనుమంత, శ్రీనివాసరావు, రఘుబాబు, నరేందర్, జాన్ బి, అరుణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల వద్దకే పాలన

### - అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాక్‌తో సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే మట్ట



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డ్, ద్వారకాపూరి కాలనీ లో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్ ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరిస్తూ ప్రజల వద్దకే పాలన అంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు. ఎమ్మెల్యే కాలనీ లోని రోడ్లు , డ్రైనేజ్ , విధి లైట్స్ మరియు పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు లు నేరుగా పరిశీస్తాము అని, సత్తుపల్లి మున్సిపాలిటీని తిరిగి అభివృద్ధి పదం లో నడిపిస్తాము అని హామీ ఇచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క సహకారం తో, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, అదేవిధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రోత్సలంతో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## టి యు డబ్ల్యూ ఐ జే యు 4వ మహాసభను జయప్రదం చేయండి..




కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) ఈ నెల 24న వైరా పట్టణంలో నిర్వహించే టీ యు డబ్ల్యూ ఐ జే యు 4వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ మోటపోతులు బాబురావు పిలుపునిచ్చారు.మహాసభ ను విజయవంతం కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు.సె%శీ%టర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్వాపురం అడ్డ రోడ్ వద్ద వున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించి జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ...ఎన్నో ఎడ్లు గా విలేకరిగా పనిచేస్తూ ఎటువంటి ప్రతి ఫలం రాల్లేదని న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఇండ్ల స్థలం ఇస్తానని చెప్పి మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హర్వత ఉన్న ప్రతి ఒక్కరికీ బిపి ఎల్ సర్వే ద్వారా అందిస్తామని చెప్పిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట ఇచ్చారని వెయ్యి కళ్ళ ఆశతో వున్న సమస్యలను ప్రభుత్వం పరిస్కరి౦కాలని కోరారు.పలు డిమాండ్లతో చర్చించే మహాసభలకు యూనియన్ రాష్ట్ర నాయకత్వం,జిల్లా నాయకత్వం హాజరై తున్నారని సకాలంలో హాజరై విజయవంతం చేయాల్సి కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తుమ్మలపల్లి.మంగపతి, పగడాల.మధు,నాగేశ్వరావు,కవిడ.రాము,రవి పాల్గొన్నారు.

## వ్యభిచారుల ముఠా గుట్టు రట్టు.

### - కేసు నమోదు చేసిన పోలీస్ వారు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్

శనివారం మధ్యాహ్నం సమయంలో సత్తుపల్లి ద్వారకాపురి కాలనీలో సమాచారం మేర వ్యభిచారుల ముఠా పై పోలీసులు కొరడా ఝులించారు.వివరాలలోకి వెళితే... ఎస్ ఐ ఎస్ .వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేయుచుండగా సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ లో ఒకఇంటిలో వ్యభిచారం నడుస్తున్నదని వచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు అక్కడకు వెళ్ళి తనిఖీ చేయగా అక్కడ వ్యభిచార గృహంలో విటులు దొరకగా, పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించగా ఇంటి యజమాని నుండి ఇల్లు అద్దెకు తీసుకొని వ్యభిచారం చేస్తూ వచ్చిన డబ్బులలో ఇంటి యజమాని మరియు ఆమె ఇద్దరు డబ్బులు పంచుకుంటున్నారు అని చెప్పగా పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేశారు.

# గౌడన్నలకు చేయూతగా ఈత చెట్లు

**-వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రఘునాథగూడెంలో మొక్కలు నాటిన అధికారులు**





**కల్లూరు జూలై 19(సూర్య న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామపంచాయతీలో ఎర్రగుంట చెరువు కట్టపై ఈతచెట్లు నాటే కార్యక్రమాన్నికి ఎంపీడీవో చంద్రశేఖర్,ఎక్సైజ్ ఎస్ఐ శేఖర్ పాల్గొని మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిస్థితుల ప్రభావాలను బట్టి తగ్గిన తాటి,ఈత చెట్ల వల్ల గీత కార్మికులకి జీవనాధారం కోల్పోతున్నారని వారి ఆర్థిక అభివృద్ధికి,జీవనోపాధికి గౌడ సంఘాల కోరిక మేరకు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, మంత్రులకి విన్నవించగా గీత కార్మికులకు ఇబ్బంది లేకుండా వన మహోత్సవ కార్యక్రమంలో ఈత చెట్లు నాటించడం వల్ల వారికి జీవనోపాధి కలుగుతుందని తెలియజ ేయడంతో నాటించడం జరుగుతుందని తెలిపారు.గీత కార్మికులు ఈత చెట్ల పోషణ, పెంపుదలపై శ్రద్ధ వహించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నాణ్యమైన కల్లు అందించి తాము లాభాలు పొందడమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి సహకరించాలని తెలిపారు.గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ సంఘాలను పట్టించుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వమని అన్నారు. ముదిరాజులకు ఇచ్చినట్లే ద్విచక్ర వాహనాలు గీత సామాగ్రి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుక్క రానా,కర్నాటి రామకృష్ణారెడ్డి, వెంకట రెడ్డి,కుక్కసాంబయ్య,గోపయ్య,వెంగళరావు, మాధవ రావు, అధికారులు హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు నరసింహా రావు ప్రేమ్ కుమార్ వీరబాబు హరీష్ ఉపాధి హామీ జెఈ పుల్లారావు టి ఏ సురేష్ గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎఫ్ ఏ రాము గీత కార్మికులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి కేటాయించిన మూడు లారీల యూరియా ఏమైంది?

**వైరాటౌన్(సూర్య న్యూస్):-జూలై 19**



రైతులకు ఎరువులు విత్తనాల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి.శనివారం మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో రైతులకు కేటాయించిన మూడు లారీల యూరియాను పక్క గ్రామానికి తరలించారంటూ శనివారం స్థానిక గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.తమ గ్రామం పేరుతో వచ్చిన యూరియాను ప్రక్కనే ఉన్న గొల్లపూడి గ్రామానికి తరలించినప్పుడు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్లపూడి గ్రామంలో యూరియా పంపిణీ చేస్తున్నట్లు కనీసం సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో కూడా సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా గ్రామం పేరు మీద వచ్చిన మూడు లారీల యూరియా ఏమైందని,ఎప్పుడు,ఎక్కడ ఎవరికి పంపిణీ చేశారని సిబ్బందిని నిలదీశారు.శనివారం ఒక లారీ లోడ్ యూరియాను గ్రామంలో సరఫరా చేశారు.అయితే ఒక్క లారీ లోడ్ యూరియా మా గ్రామానికి ఎలా సరిపోతుందంటూ సిబ్బందిని ప్రశ్నించారు.యూరియా పంపిణీ చేస్తున్న సిబ్బందిని నిలదీయగా తమకేమి సంబంధం లేదంటూ పూర్తి వివరాలు కావాలంటే సీఈఓ ఆనంద్ రావు ని కలుసుకోవాలని తెలియజేశారు.రైతులు ఇంతగా అడుగుతున్నా కనీసం సరైన సమాధానం ఇవ్వటం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామాల రైతులకు ఎటువంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బోనాల జాతర

**- అట్టహాసంగా జరిగిన బోనాల పండుగ**

**- ముఖ్యఅతిథులుగా హాజరైనపాఠశాలకరస్పాండెంట్ కోటేశ్వరావు ప్రిన్సిపల్ వాణి మేడం**





**వైరాసూర్యమేజర్ న్యూస్::**
స్థానిక వైరా లోగల వాణి వివేకానంద విద్యాలయంలో ఆషాడమాస సందర్భంగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా పాఠశాలలో మహిళా టీచర్స్ బోనాలు తయారుచేసి అమ్మవారి విగ్రహాలను అలంకరించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో బోనాల వేడుకలను ప్రారంభించారు ఈ యొక్క బోనాలు వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు సార్, ప్రిన్సిపాల్ వాణి మేడం హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకమైన పండుగ బోనాలు అని ఈ యొక్క పండుగ మన సొంత రాష్ట్రంలో జరుపుకోవడం చాలా ప్రత్యేకతతో కూడుకున్నదని మన ఆచార సాంప్రదాయాలకు బోనాల పండుగ ఇలాంటి పండుగ వేడుకలను మన పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు అనంతరం పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పత్తి పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ శనివారం సందర్శించారు. పత్తి పంటలకు అక్కడక్కడ సోకిన వడలు తెగులును గుర్తించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితి వల్ల మండలంలో అక్కడక్కడ సాధారణంగా వడలు తెగులు కనిపిస్తుందన్నారు. వడలు తెగులు సోకిన పత్తి మొక్కలను పీకి పంటకు దూరంగా వేయాలని రైతులకు సూచించారు. నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ రెండు గ్రాములు లీటర్ నీటితో కలిపి మిశ్రమాన్ని మొక్క మొదలు భాగంలో తడిచేలా పిచికారి చేయాలని, 13.0.45 (పొటాషియం నైట్రేట్) వంటి సూక్ష్మ పోషకం 5 గ్రాములు లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. అంతర్ కృషి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పత్తి పంటకు సోకిన వడలు తెగులును నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బంధం రజిత, రైతులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో బోనాలు వేడుకలు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
బోనం అనగా భోజనం అని అర్థం. దేవునికి సమర్పించే నైవేద్యంగా దీనిని భావిస్తారు. తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాలు పండుగను శనివారం విశ్వశాంతి ప్లే స్కూల్ లో నిర్వహించారు.బోనాలు కుండలను పసుపు, కుంకుమ, వేప రెమ్మలతో అలంకరించారు. పూజలు అనంతరం విద్యార్థులు పోతురాజు, పోలేరమ్మ, మారెమ్మ, అంకాలమ్మ వేషధారణలో నెత్తిన బోనాలు పెట్టుకుని , వేప రెమ్మలు చేతపట్టి బోనాల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చదువుకే మొదటి ప్రాధాన్యత

**- చదువు అన్నా...చదువుకునే వారన్నా...ఎంతో ఇష్టం**

**- రాష్ట్ర నేత మట్ట దయానంద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
చదువు అన్న.... చదువుకునే వారన్నా తమకు ఎంతో ఇష్టమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గురుకుల పాఠశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవిత గమనాన్ని, దేశ అభివృద్ధి భవిష్యత్ రహదారి ఒక్క విద్య మాత్రమేనని అన్నారు. అందుకే చదువంటే చదువుకునే వారన్న తమకే ఎంతో ఇష్టమని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో మొదటి ప్రాధాన్యత చదువుకే ఇస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 40 శాతం డైట్ చార్జీలు, 55 రూపాయల ఉన్న కాస్మెటిక్ చార్జీలు, 175 రూపాయలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచారని తెలియజేశారు. విద్యార్థులు చదువులు బాగా రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గురుకుల పాఠశాలలో చిన్నారుల తో మాట్లాడి హాస్టల్ భద్రతలను, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుణి లతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అడవి మల్లెల ప్రిన్సిపల్ విజయ్ కుమారి, పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, భాగం నీరజ, రాజబోయిన కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్న స్వామి, గూడూరు మాధవరెడ్డి, పిల్లి నవజీవన్, పోతురాజు కిషోర్, గాయం శ్రీను, పాకలపాటి సతీష్, ఆదినారాయణ, కర్రి కమలాకర్, కేలోతు సురేష్ నాయక్, కొల్లి రాజా, రమేష్, మాధవ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో మహిళలకు మంచినీటి సౌకర్యం



**వైరా సూర్య మేజర్ న్యూస్::-**
వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ డివిజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని వ్యవసాయ మార్కెట్ ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 5000 మందికి మహిళలకు వాటర్ క్యాన్లు ద్వారా మం చినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు మంచి నీటి స్టాల్ ను స్థానిక శాస నసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నమెంట్ డాక్టర్ కాపామురళీకృష్ణ ప్రారంభిం చారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులను అభినందించారు జాబ్ మేళాలో కూడా లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని మేము అడిగిన వెంటనే డాక్టర్ కాపామురళీకృష్ణ ఇందిరా మహిళా శక్తి సంబరాలు పాల్గొన్న మహిళలకు మరియు డ్వాక్రా సంఘాల మహిళలకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ మరికంటి రాంగోపాల్ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పుల కుప్ప గా చేసింది మీరు కాదా..



- మా జిల్లా కార్యకర్తలు చాలు నిన్ను తరిమి తరిమి కొట్టడానికి.
- మా జిల్లా మంత్రుల రాజకీయ అనుభవం అంత లేదు నీ వయస్సు.
- ఖమ్మం జిల్లా అభివృద్ధిని సర్వనాశనం చేసింది మీరు కాదా.
- ప్రెస్ మీట్ లో కే సి ఆర్, కే టీ ఆర్ పై హాట్ కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొన్న ఖమ్మంలో కేటీఆర్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ లోని మంత్రులను ఉద్దేశించి ఇష్టానుసారంగా కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఖండిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది అని ఏ మొహం పెట్టుకొని ఖమ్మం జిల్లా కి వస్తున్నావు ఖమ్మం జిల్లా అభివృద్ధిని సర్వనాశనం చేసిన మీకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు సరిపోదా అని కే సి ఆర్, కే టీ ఆర్ మీరా హామీల గురించి మాట్లాడేది మీరిచ్చిన హామీ దళిత ముఖ్యమంత్రి ఎక్కడ, మీరిచ్చిన హామీ దళిత బంధు ఎక్కడ, మీరిచ్చిన హామీ బీసీ బంధు ఎక్కడ, మీరిచ్చిన హామీ ఇంటికొక ఉద్యోగం ఎక్కడ, మీరిచ్చిన హామీ దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ, మీరిచ్చిన హామీ పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ ఇలా చెప్పుకుంటూ పోతే మీ హామీలు పుస్తకాలు రాయొచ్చు అని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు అన్నారు. మహిళల ను అవమానపరుస్తూ, హేళన చేస్తూ మీరు చేసిన కామెంట్స్ ని ఒక మహిళగా ఖండిస్తున్నాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నోటికి వచ్చినట్టు తిడుతున్నావ్ మీ దిగజారుడు రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మరి యొక్క సారి అవమానపరిస్తే మా ఖమ్మం జిల్లా కార్యకర్తలే నిన్ను తరిమి తరిమి కొడతారు. అని మా జిల్లా మంత్రులపై నువ్వు చేసిన కామెంట్స్ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాను అని మా జిల్లా మంత్రుల రాజకీయ అనుభవం అంత లేదు నీ వయసు వారి అనుభవం ముందు నీ పిల్ల చేష్టల అని కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రతి పేదవాడి కష్టం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రధాన భూమిక పోషించిన ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉమ్మడి జిల్లాలో వారు చేసిన అభివృద్ధి తెలుసుకో చూసి నేర్చుకో అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బహిరంగంగా చాలెంజ్ చేసి మీ పార్టీని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లేకుండా చేశారు వారిపై నువ్వు లేనిపోని అబండాలు మాటలు మాట్లాడితే ఈసారి వారు కన్నెర్ర చేస్తే రాష్ట్రంలోనే నీ బి ఆర్ ఎస్ పార్టీ దిక్కు లేకుండా పోతుంది అని మీ బి ఆర్ ఎస్ పార్టీ పాలన కాలంలో మీరు చేసిన ఫోన్ ట్యాపింగ్ వల్ల ఎందరి ఆడపిల్లల జీవితాలు తారు మారయ్యాయో ప్రజలందరికీ తెలుసు టిఆర్ఎస్ పార్టీ అంటేనే వసూళ్ల దందా పార్టీ, గూండాయిజం పార్టీ, నయవంచన చేసే పార్టీ మీ పార్టీలో నిలబడే అభ్యర్థులే మీకు కరువయ్యారు అని అన్నారు. ఈ రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో మీ బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు భట్టి , తుమ్మల, పొంగులేటి మరియు ఇతర క్యాబినెట్ మంత్రులు ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు పరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. ముందు మీ ఇంటి సమస్యను చక్కదిద్దుకోండి స్వయంగా మీ అక్క కవిత గారే నా ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందని తెలిపారు రేవంత్ రెడ్డి దెబ్బ ఎలా ఉంటుందో కే సీ ఆర్ కి, నీకు బాగా తెలుసుగా. ఇందిరమ్మ ఇళ్లతో గ్రామ గ్రామాన పండగ వాతావరణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నావు అని రేవంత్ రెడ్డి కష్టపడి కింద స్థాయి నుంచి ఈరోజు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారు నీలాగా విదేశాల్లోంచి ప్రజల సొమ్ముతో ఎదగలేదు ఆనాడు మీ ఆస్తి ఎంత ఈరోజు మీ ఆస్తి ఎంత.ఈ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది తండ్రి కొడుకులు ఓ మాయల మరాఠీలు అని కేటీఆర్ రాకతో ఖమ్మం జిల్లా అపవిత్రమైనది అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కేటీఆర్, కెసిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసినారు. ఈ ప్రెస్ మీట్ లో బిసి సంఘ నాయకులు నారాయణవరపు శ్రీనివాస్, కమల్ పాషా, చల్లగుల్ల నరసింహారావు, చల్లగుల్ల కృష్ణయ్య, గాదే చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు..

-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్
-అన్ని పథకాల అమలు మహిళల పేరునే
-వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే





**ఖమ్మం (సూర్య బ్యూరో): / వైరా, జూలై -19**
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు.నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దు తున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, జిరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలం చెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుంద న్నారు. కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**మధిర:సూర్య మేజర్ న్యూస్:**
వైరా పట్టణంలో ఈ నెల 24న జరగబోయే టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక రెడ్డి గార్డెన్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసి జర్నలిస్టుల హక్కులను సాధించామని ఆయన గుర్తు చేశారు. టియు డబ్ల్యూజె పోరాటాల ఫలితంగానే గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 24న వైరాలో జరిగే టియు డబ్ల్యూజే ఐజెయు జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, టి కె ప్రసన్నన్, కాకరపర్తి శ్రీనివాసరావు, మధు, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు,విత్తనాల కొరత లేకుండా చూడాలి

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాయి**
**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్**




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఎరువులు,విత్తనాల కొరత లేకుండా చూడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేసారు. శనివారం జూలూరుపాడు మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి శ్రీధర్ మాట్లాడుతూ రైతాంగానికి ఎరువుల కొరత తీవ్రంగా ఉందన్నారు. మండల రైతులకు యూరియా అందుబా టులో లేదని, ఒక్కో రైతుకు ఒక్క యూరియా కట్టను మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. ప్రభుత్వాలు రైతులకు విత్తనాలు, ఎరువులను సమృద్ధిగా ఉండేలా చూడాలని డిమాండ్ చేసారు. లేని యెడల రైతులు తో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కొండపల్లి శ్రీధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, మాలోత్ రాములు, ధారావత్ రమేష్ ,బోడా అభిమిత్ర, బానోత్ రూప, నరసింహారావు, రెడ్డి బోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తొట్టిపంపు గ్రామంలో వైద్య శిబిరం....






అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండల పరిధిలోని తొట్టి పంపు గ్రామంలో శని వారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేశారు. వారానికి ఒకసారి డ్రై పాటించాలని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వృద్ధి చెందుతాయని, వాటి వల్ల డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్య శిబిరంలో గుర్తించిన జ్వర పీడితులకు రక్త నమోనాలు సేకరించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేష్ , వైద్య సిబ్బంది జయలక్ష్మి ప్రకాష్ రావు, దుర్గ భవాని, కోటేశ్వరావు, అంగన్వాడి సూపర్వైజర్ మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో 35 మంది ప్లేస్మెంట్ పొందిన విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు




కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) స్థానిక విజయ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు శనివారం నిర్వహించిన ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగం సాధించారు.నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రిక్రూట్మెంట్ డ్రైవ్ ని మూడు రౌండ్లలో నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో వివిధ గ్రూపులకు చెందిన 35 మంది విద్యార్థులు ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ప్లేస్మెంట్ సాధించి హౌరా అనిపించారు .అలాగే ఈ విద్యా సంవత్సరానికి ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థులలో 150 కి పైగా కాగ్నిజెంట్ ,టీసీఎస్, ఎక్సర్, ఇన్ఫోసిస్ క్యూ స్పైడర్, సిప్లైఈ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్. మొదలగు సంస్థలలో ప్లేస్మెంట్ సాధించటం శుభ పరిణామం అన్నారు.కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఆయేషా తరణం కళాశాలలో ఆన్ క్యాంపస్ డ్రైవ్ ని నిర్వహించటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి.చిన్నయ్య, ప్లేస్ మెంట్ సాధించిన విద్యార్థులను అభినందించారు,ఉద్యోగ అవకాశం కల్పించినందుకు విద్యార్థుల తరపున కళాశాల యాజమాన్యానికి అట్టి సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పారుపల్లి.విజయలక్ష్మి ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు, అలాగే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బీ టెక్ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారిని అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి .చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఆయేషా తరుణం, డీన్ డాక్టర్. డి. శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్. ఫరీద్ బాబా గారు మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# హరిప్రియను సన్మానించిన భారత రాంబాబు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన కురుమబిడ్డ కంచు హరిప్రియ కు నీట్ ఫలితాల్లో ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ కు ఎంపికైన ఆమెను శనివారం కురుమ సంఘం జిల్లా నాయకులు భారత రాంబాబు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదు అని హరిప్రియ నిరూపించిందని, తల్లిదండ్రుల కలలు నెరవేర్చి త్వరలో డాక్టర్ గా గ్రామానికి వచ్చి సేవ చేయాలని కోరారు. అనంతరం హరిప్రియ వైద్య విద్య నిమిత్తం రాష్ట్ర కురుమ సంఘం తో మాట్లాడి ఆర్థిక సహాయం చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చిన్నం రామకృష్ణ, గౌర వెంకటకృష్ణ, కంచు రామకృష్ణ, చేగురి వేణు, బోమ్మకంటి వెంకటేశ్వర్లు, ఉన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం శాఖలో ఘనంగా బోనాల సంబరాలు





ఖమ్మం (సూర్య బ్యూరో): మామిళ్లగూడెం బ్రాంచ్లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో బోనాల పండుగను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ బోనాల వేడుకను ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .జానపద నృత్యాలు, పటాకులు, హారతులు, మంగళ వాయిద్యాలతో స్కూల్ ప్రాంగణం సాంస్కృతిక వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి అమ్మవారికి బోనాలు సమర్పించడం మరింతగా ఆకట్టుకున్నది.ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "ఈ రకమైన సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సంస్కృతి, భక్తి భావన పెరుగుతుంది" అని పేర్కొన్నారు.ఈ బోనాల ఉత్సవాన్ని విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య ,ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి ,హై స్కూల్ డీన్ ఉమా ,ప్రైమరీ ఇన్చార్జ్ మధుహారిక, పిపిటి ఇంచార్జ్ గీత , ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో నిబంధనలు పాటించాలి!

**-టి యస్ యుటిఎఫ్ కామేపల్లి మండల శాఖ డిమాండ్!**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మిగులు ఉపాధ్యాయులను కొరత ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు విషయంలో అధికారులు డి యస్సి వారి ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ కోరినారు.నేడు కామేపల్లి లో జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్,బదిలీలు చేపట్టాలని ,పెండింగ్ బిల్లులు , డి ఏ లు చెల్లించాలని డిమాండ్ చేశారు చేసారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్,పీఇ టీ పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి నల్లమోతు శ్రీనివాసరావు,జక్కుల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు యం రవి, మండల నాయకులు వెంకన్న,సైదులు,నరసింహారావు,రమణ ,శేషయ్య, రాము ,దివ్య ,భవాని తదితరులు పాల్గొన్నారు.



# రేగా నర్సమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ నేత గిరిబాబు నివాళి

**– మాజీ ఎమ్మెల్యే కాంతారావు ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ ఇటీవల మరణించారు .ఆమె దశ దిన కర్మ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిత్రుడు రేగా కాంతారావు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ పాలుదాస్ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు,మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్, గుమ్మడి మహేష్, బుడిపుడి ప్రభాకర్, పోతురాజు రామారావు, కాసిమాళ్ళ కమలాకర్, బుడిపుడి ప్రతాప్, వేమూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 20 :**
మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన కోమటి లాజరు (రామకృష్ణ) గత కొన్ని నెలలుగా అనారోగ్యం తో బాధపడుతూ శని వారం తుది శ్వాస విడిచారు. లాజరుకు బార్య మరియరాణి ఉదయ్ కుమార్ దయాకర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు విషయం తెలుసు కున్న గ్రామస్తులు కన్నీటి పర్యంత మయ్యారు అందులో బాగంగా పలు రాజకీయ పార్టీ నాయకులు లాజర్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు నివాళులర్పించారు.

# వేంసూరులో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలో మర్లపాడు సెంటర్ నందు ఖమ్మం లో కేటీఆర్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీలోని మంత్రులను ఉద్దేశించి ఇష్టాను సారంగా కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి మహమ్మద్ పైజుద్దీన్ అట్లూరి సత్యనారాయణ రెడ్డి రేగళ్ల శ్రీనివాస్ రెడ్డి రాఘవరెడ్డి ఎర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### – జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



**బోనకల్ సూర్య మేజర్ న్యూస్):**
పేదల సొంతింటి కల సహకారం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా మండలంలోని రాపల్లి గ్రామంలో లబ్ధిదారుల నూతన ఇంటి నిర్మాణ పనులను జిల్లా పంచా యతీ అధికారి ఆశాలత శనివారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని కోరారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధంపై దృష్టి సారించకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల తలెత్తకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణకు బాధ్యత వహించాలని సూచించారు. మొక్కల పెరుగుదల వల్ల మానవాళికి ఆరోగ్య భద్రత పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణాధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గృహ నిర్మాణ శాఖ ఏఈ అక్తర్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు బిర్యానికి అమ్ముడుపోయే వాళ్ళు కాదు:

### – రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడుసత్యనారాయణ
### –కేటీఆర్ ను రాళ్లతో కొట్టండి
### –కారాగారాలలో సేద తీరేటైంఆసన్నమైంది

**వైరా సూర్య మేజర్ న్యూస్ః**
తెలంగాణ ప్రజలు బిర్యాని కి అమ్ముడుపోయారని విమర్శలు చేసిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రాష్ట్ర ప్రజలు రాళ్లతో కొట్టాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైరా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శనివారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు రాష్ట్రంలోని ప్రజలకు తాము అన్నం పెడితే కాంగ్రెస్ నాయకులు చూపించిన బిర్యానికి కక్కుర్తి పడ్డారని ఖమ్మం లో కేటీఆర్ చేసిన విమర్శలను ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజలు బిర్యాని కి అమ్ముడుపోయేవారు కాదని స్పష్టంగా తెలిపారు. బిర్యానీకి అమ్ముడుపోయి సంస్కృతి కెసిఆర్, కేటీఆర్, దేనని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతికి కెసిఆర్ కేటీఆర్ పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్. బి ఆర్ఎస్. నాయకులు విమర్శిస్తే సహించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



కేటీఆర్ కు కారాగారాల్లో సేద తీరాల్సిన సమయం ఆసన్నమైందని ఆసక్తి కల వ్యాఖ్యలు చేశారు. పదేళ్లురాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ కనీసం పేదలకు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్దేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మారుతి రామదాసు నాయక్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం స్టడీసర్కిల్ నర్సింహారావుకు సతీవియోగం

### –పలువురిని నివాళిఅంత్యక్రియలు పూర్తి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం స్టడీ సర్కిల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జీవి. నర్సింహారావు సతీమణి రాజేశ్వరి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజేశ్వరీకి ఇటీవలే గుంటూరులో వైద్యం చేయించారు. ఆరోగ్యం కుదుట పడడంతో ఖమ్మం రిక్కాబజార్ సెంటర్ లోని తమ ఇంటికి తీసుకు వచ్చారు. కొన్నాళ్లపాటు బాగానే ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయిస్తు న్నారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి స్వశ తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం నగరంలోని ఆరోగ్య ఆస్పత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన వైద్యులు ఆమెకు వైద్యసే వలు అందించడంతో కాస్త కుదుటపడ్డారు. అంతా బాగానే ఉందని అనుకునే లోపే పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం రాజేశ్వరి కన్నుమూశారు. ఆమె మ%-%తదేహాన్ని రిక్కాబజార్ సెంటర్లోని తమ ఇంటికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులతోపాటు సమీప బంధువులు తండోప తండాలుగా ఆమె పార్థివ దేహాన్ని చూసేందుకు తరలివచ్చారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల రాకతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. పలువురు నాయకులు, పలు విద్యా సంస్థల



యాజమాన్యాలు వచ్చి రాజేశ్వరీకి నివాళులర్పించారు. నర్సింహారావు, తన కుమారుడు గిరిధర్ ను పరామర్శించి సానుభూతి తెలిపారు. సాయంత్రం 5గంటలకు స్థానిక శ్మశానవాటికలో అత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజేశ్వరీ ఆప్యాయతలు, అనురాగాలకు మారు పేరుగా ఉన్నారని, తమ కళాశాలలో చదువుకునే విద్యార్థులను తన సొంత బిడ్డల్లా చూసుకునేవారని అన్నారు. ఎవరినైనా ఎంతో మర్యాదపూర్వకంగా, ఆప్యాయతతో పలకరించేవారని అన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమపై మేడం చూపిన ఆప్యాయతలను గుర్తు చేసుకుంటూ.. కన్నీటి పర్యాంతమయ్యారు.

# పోడు భూముల పేద మహిళలపై పారెస్టు అధికారుల దాడులు అభ్యంతకరం..

### –మాణిక్యారం పోడు భూమిల దారుల సమస్య పరిష్కరించాలి –సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 19)తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు పోడు భూములను పట్టాలు జారీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,పోడు భూముదారుల జోలికి వెళ్లవద్దని చెప్పుతున్నా, ప్రభుత్వం పోడు భూమి దారుల పైన దాడులు చేయటం వలన రాష్ట్రంలోని ప్రజల పైన అధిక ధరలు భరించాల్సి వీటిని గుర్తు పెట్టుకొని పోడు భూములు గాని పట్టాదారులు గాని వారు కావలసిన సదుపాయాలని ప్రభుత్వం కల్పించాలి. అలా చేయను పక్షంలో రాబోవు కాలంలో కాంగ్రెస్ కి అధోగతి పాలు



తప్పదు.పేదలపై పారెస్టు దాడులు కొనసాగిస్తూనే ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ విమర్శించారు. శనివారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మాణిక్యారం,ఎర్రబోడు మహిళా పోడుభూముల దారులపై మగ సిబ్బంది దాడులు దిగటం విచారకరమన్నారు.దీనిపై న్యాయ విచారణచేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్లాంటేషన్ కోసం సాగు చేస్తున్న పోడును ప్రత్యామ్నాయంగా పోడు చూపుతామని హామి ఇచ్చి ప్లాంటేషన్ చేసిన తర్వాతు దానిని విస్మరించటం తగదన్నారు. పోడు సమస్యను జఠిలం చేయకుండా సామరస్య ధోరణిలో పరిష్కరించాలని ఫారెస్టు ఉన్నతాధికారులను అధికారులను కోరారు.



సమస్య పరిష్కారం అయ్యేవరకు న్యూడెమోక్రసీ పేదల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పీవోడబ్ల్యూ మండల కార్యదర్శి వై.జానకి, ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయల శ్రీను, ఆలెం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు...

**-ఘనంగా బోనాల సంబురాలు**
**-బోనాలతోఅమ్మవారు,పోతురాజులు వేషధారణతో కనువిందు...**
**-నేత్రపర్వంగా బోనాలతో ఊరేగింపు...**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అయిన బోనాల వేడు కలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హెూరె త్తాయి. బోనంను సంప్రదాయ కరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి, పోతురాజు వేషధా రణ లతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తుల లో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. తమ తమ ఇండ్ల లలో బోనాలు తయారు చేసుకొని వచ్చిన విద్యా ర్థినిలు పురవీధుల్లో సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు నిర్వహిం చారు. అమ్మవారి వేషధారణలతో, పోతురాజు వేషధారణలతో విద్యార్థినీ విద్యార్థులుఈ ఊరేగింపులో అగ్ర భాగాన ఉండి కనువిందు చేశారు. అనంతరం బోనాలను సమీప అమ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలతో మహెూన్నత స్థానం ఉందన్నారు. మారుమూల పల్లె నుంచి నగరం వరకు బోనాల సంబురాలు అంతట హెూరు ఎత్తుతున్నాయని తెలిపారు. ఆషాఢ మాసం, శ్రావణ మాసాలలో తెలంగాణ అంతట బోనాల సంబు రాలతో మురిసిపోతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులలో బోనాల విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల సంబురాలని జరుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా బోనాల సంబురాలు










**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆషాడ మాసం బోనాల సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో శోభాయాత్రను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు పండుగ విశిష్టమైందని అన్నా రు గ్రామ దేవతలను పూజిస్తూ రైతులు సామాన్య ప్రజలు అందరూ కూడా లోక కళ్యా ణం కోసం బోనాలను అమ్మ వారికి సమర్పించి గ్రామం సమృద్ధిగా ఉండా లని గ్రామ సౌఖ్యము పంట లు విరివిగా పండడానికి పెరగడానికి అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మా ట్లాడుతూ సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని విద్యార్థు లకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐజేయూ సభ్యత్వాలు స్వీకరిస్తున్న జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే ఖాదర్ బాబా



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 19 :**
ఈనెల 24న వైరా మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్ లో జరిగే టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె ఖాదర్ బాబా కోరారు. శనివారం కల్లూరు మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహతలీ, ప్రధాన కార్యదర్శి కే,రామనారాయణతో సహా పలువురు మంత్రులు పాల్గొన్నట్లుగా తెలిపారు.. జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ పలు తీర్మానాలు ప్రవేశపెట్టే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి**
**- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునే ందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా మలేరియా అధికారి డా. వెంకట రమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే ఏ విధంగా జరుగుతుందో మండల వైద్యాధికారి డా. వేముల స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు నెలలో 25 బ్లడ్ స్మియర్ లు తీయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించినటువంటి పలు రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో డ్రైనే కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. 0 నుంచి 40 సంవత్సరాల ఎస్టి జనాభా వారికి సికెన్ సెల్ ఎనీ మియా పరీక్షలు చేయాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు పంపిణీ చేయాలన్నారు. తరుణ వ్యాధుల పట్ల ప్రజలతోపాటు ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒ వెంకటరావు యాదవ్, ఎం పి హెచ్ ఎస్ దానయ్య, సీనియర్ సహాయకులు అహ్మదీ బేగం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్స్ అనూష, రమాదేవి, ఫార్మసీ ఆఫీసర్ రాధాలత, ల్యాబ్ టెక్నీషియన్ లు యాకూబ్, నాగరాజు, ఏఎన్ఎం సరస్వతి, ఆశాలు పాల్గొన్నారు.,

# ఖమ్మం స్టడీసర్కిల్ అధినేత సతీ మణి మృతి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం స్టడీ సర్కిల్ జూనియర్ కళాశాల అధినేత , కరస్పాండెంట్ జీవి. నర్సింహారావు సతీమణి రాజేశ్వరి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు ఇటీవలే గుంటూరులో వైద్యం చేయించారు. ఆరోగ్యం కుదుట పడడంతో ఖమ్మంలో రిక్కాబజార్ సెంటర్ లోని ఇంటికి తీసుకు వచ్చారు. కొన్నాళ్లపాటు బాగానే ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడటం గమనించి , కుటుంబ సభ్యులు ఖమ్మం నగరంలోని ఆరోగ్య ఆస్పత్రికి ఆమెను తరలించారు. సకాలంలో వైద్యులు ఆమెకు చికిత్స అందించడంతో కాస్త కుదుటపడ్డారు. అంతా బాగానే ఉందని అనుకునే లోపే హఠాత్తుగా పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. కాగా ఆమె భౌతిక కాయాన్ని రిక్కాబజార్ సెంటర్ లో ఉన్న ఇంటికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులతోపాటు సమీప బంధువులు , స్నేహితులు, శ్రేయోభిలాషుల రాకతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు , పలు విద్యా సంస్థల అధినేతలు ఆమె భౌతిక కాయని సందర్శించి , నివాళులర్పించారు. నర్సింహారావు, కుమారుడు గిరిధర్ ను సంతాపం , ప్రకటి స్తూ సానుభూతి తెలిపారు. సాయంత్రం 5గంటలకు స్థానిక శ్మశానవా టికలో అత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజేశ్వరీ ఆప్యాయతలు, అనురాగాలకు మారు పేరుగా ఉన్నా రని, తమ కళాశాలలో చదువుకునే విద్యార్థులను తన సొంత బిడ్డల్లా చూసుకునేవారని కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో మర్యాదపూర్వకంగా, ఆప్యాయతతో పలకరించేవారని అన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమపై మేడం చూపిన ఆప్యాయతలను గుర్తు చేసుకుంటూ.. కన్నిటీ పర్యాంతమయ్యారు.

# గోర్ బంజారాల బతుకమ్మ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించాలి

**–తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఆగస్టు నెలలో జరిగే గోర్ బంజారాల బతుకమ్మ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ , జనరల్ సెక్రెటరీ బి.లచ్చు నాయక్ , స్టేట్ ట్రెజరర్ ధరావత్ రాములు నాయక్ లు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు ప్రతి తండాకు లక్ష రూపాయలు గ్రాంటు మంజూరు చేయాలని , పండుగను పురస్కరించుకొని సాధా రణ సెలవు ప్రకటించాలని , ప్రతి తండాకు తీజ్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసి ఘనంగా జరుపుకోవాలని , తీజ్ పర్వదినాలు కేవలం శుక్లపక్షం అనగా చాందిని రాత్ లో మాత్రమే చేయాలని , మనం ప్రకటించే తీజ్ ఉత్సవ క్యాలెండర్ కూడా ఆ విధంగా ఉండేలా చూసుకోవాలని , గోర్ బంజార జాతి పెద్దల ప్రకారం ఉత్సవాలు ఈ రకంగా శుక్లపక్షం చాందిని రాత్ శుక్రవారం ఆగస్టు1న ఘువు గాలేరో , ఆగస్టు 2 శనివారం తీజ్ బోరాయేరో , ఆగస్టు 10 ఆదివారం కడావో తీజ్ , ఆగస్టు11 సోమవారం తీజ్ తోడేరో ఉండేలా చూడాలని కోరారు .

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**–మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్.నల్లమల్ల ప్రతాప్**

**తిరుమలాయపాలెం,**



**సూర్య మేజర్ న్యూస్ :–**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ తిరుమల పాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను లూటీ చేసిందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను ఆపడం లేదని గుర్తుచేశారు. అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రామారావు, నల్లమల్ల నిరణ్ కుమార్,బెల్లం శ్రీధర్, గద్దల సుధాకర్, గోవింద ఉపేందర్, గోవింద వీరభద్రం, గుంతేటి వెంకటేశ్వర్లు, గుండమల్ల నరేష్. తరులు పాల్గొన్నారు.

# విప్లవకారులు మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

**– హామీలు నెలవేర్చకుంటే పోరుబాటే**

**– సమాజాన్ని కాపాడేది కమ్యూనిస్టులే,– సిపిఐ జిల్లా మహసభల్లో కూనంనేని**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు –తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ –మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు –ఎగురవేశారు. మృతవీరుల స్మారక స్థూపాన్ని రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజేపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని, ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం –విశ్వవ్యాపితమైన సిద్దాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ –మానవాళికి కొత్త వెలుగులుని చ్చారన్నారు. సమాజహితం కోరే కమ్యునిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దామాషా పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తే భారత దేశంలో కూడా ఘననీయమైన స్థానాలు దక్కుతాయని ఆయన తెలిపారు. బూర్జువా పార్టీల అంతిమ లక్ష్యం అధికారమేనని, కమ్యూనిస్టులకు మాత్రం ప్రజాభ్యుదయం సమాజమార్పు, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు. –దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమం అమలవుతోందని, ఇప్పుడు బిజేపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని కూనంనేని తెలిపారు. ప్రజలపక్షాన కమ్యూనిస్టులు బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐఖ్యం కావాలని పిలుపునిచ్చారు. అప్పులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక “తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను –అన్వేషించాని, సంక్షేమం, అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని, లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు. పార్టీ సభల్లో –విప్లవ కార్యచరణతో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటమి తర్వాత కొందరు నాయకులు వేరుదారులు –వెతుక్కుంటారని, అదే దారిలో బిఆర్ఎస్ కవిత పయణిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టుల –అవసరం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చారిత్రిక పోరాటాలు సిపిఐ సొంతం ఎంఎల్సి నెల్లికంటి: స్వాతంత్ర్యానంతరం అనేక చారిత్రక పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ నేతృత్వంవహించిందని ఈ నేపధ్యంలో ఖమ్మం జిల్లా ఉధ్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. సిపిఐ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ నాడు సంపూర్ణ స్వాంత్ర్యానికి కమ్యూనిస్టులే పిలుపునిచ్చారని, ఆ నాటి నుండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చిన జాతీయ పార్టీగా సిపిఐ ఖ్యాతి గడించిందన్నారు. వందేళ్లలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించామని, సుదీర్ఘ పోరాటాలు కమ్యూనిస్టు పార్టీని చిరస్థాయిగా నిలిపాయని ఆయన తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా మాహసభలను నిర్వహించుకుంటున్నామని, ఈ సభల్లో భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృత చర్చ జరగాలని ఆయన కోరారు. బిజేపి రామ జంపం చేస్తోందని, కానీ అయోధ్యలో ప్రజలు బిజేపిని ఓడించారని గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 9న జరిగిన






సార్వత్రిక –సమ్మెకు అపూర్వ మద్దతు లభించిందన్నారు. నూతన సాగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు బిజేపి తలవంచక తప్పదలేదని ఆయన తెలిపారు. లౌకికవాదనం, సోషలిస్టు మొదలైన పదాలను రాజ్యాంగం నుండి తొలగించేందుకు బిజేపి కుట్ర చేస్తోందన్నారు. ఆ కుట్రలు, మతోన్మాదం, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని నెల్లికంటి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల పోరాటాలు మాత్రమే ప్రజలకు హక్కులు సాధించి పెడతాయని ఆయన స్పష్టం చేశారు. జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు అధ్యక్ష వర్గంగావ్యవహరించిన ఈ మహాసభలో సిపేట జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, షాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు, ఎస్ కే జానిమియా ఏపూరి లతాదేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణకుమార్ ఆహ్వానసంఘం బాద్యులు కర్నాటి రాంమోహన్ రావు బెజవాడ రవిబాబు యం ఎ రహీమ్ వూట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## పెట్రోల్‌తో హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు రిమాండ్

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలో మొండికుంట వైన్స్‌లో క్యాషియర్ తోట వేణు అనునతను కూర్చుని ఉండగా అదే ఊరికి చెందిన నగునూరు దుర్గాప్రసాద్ అనే వ్యక్తి బాగా మద్యం సేవించి మద్యం అప్పు అడగగా లేదన్నారని పెట్రోల్ బాటిల్లో తీసుకుని వచ్చి అక్కడ ఉన్న వారిపై పెట్రోల్ పోశాడు. ఇట్టి విషయంపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అశ్వాపురం సిఐ కూడా అశోక్ తెలియజేశారు.

## కుల మతాలకతీతంగా జరిపే ముస్లింల పండుగ కౌడిపీరీల పండుగ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు జరుపుకునే ముస్లింల పండుగ కౌడిపీరీల పండుగ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మొహర్రం పండుగ అనంతరం వారి సోదరులు అయిన కౌడిపీరీలు (ఇమామ్ కాసిం, మౌలాలి, నాలే హైదర్) పండుగను 10 రోజులు నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి చివరి రోజున కౌడిపీరీలను పాత పాల్వంచ లోని వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించే పండుగ కౌడిపీరీలు పండుగ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కౌడిపీరీల నిర్వాహకులు బాబుమీయా అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ అలీ, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి బచ్చల రామయ్య



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సాయనపల్లి మాజీ ఎంపీటీసీ బచ్చల రామయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐ పార్టీ విధానాలకు ఆకర్షితుడై సిపిఐ పార్టీలో చేరానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ, సిపిఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ మండల సహాయ కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్, ఊకే సమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** పట్టణంలోని ఒడ్డుగూడెంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అమ్మవారు, పోతురాజురూపాలలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణిమాట్లాడుతూ బోనం తెలంగాణకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కిరీటం వంటిదని, గ్రామీణ జీవన సంస్కృతికి, ప్రకృతికి తెలంగాణ ఆడబిడ్డలు ఇచ్చే నివాళి అని వివరించారు.కొత్తగూడెం జోన్ ఏ.జి.యం.జయ ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాతే మన సంస్కృతి, సంప్రదాయాలైన కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనానికి తగిన గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జ్ షమ్స్ ఇరాయ్, పి.పి.టి. ఇన్‌చార్జ్ బందారు శిరీష మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు బోనాల పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

# విద్యానగర్ గ్రామపంచాయతీలో గ్రామసభ

**పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత...**

**ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అధికారి యశ్వంత్**




**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) :** మండలపరిధిలోని గ్రామపంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ కార్యక్రమానికి గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అధికారి యశ్వంత్, గ్రామ పంచాయతీ అసిస్టెంట్ అధికారి రవికుమార్ పాల్గొని మాట్లాడారు. మొక్కలు పెంపకం, వాటి ఉపయోగాలను గూర్చి వివరించారు. మొక్కలు పెంచడం ద్వారా మొక్కలు పెరిగి పెద్దవై అవి కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకొని, సహజసిద్ధమైన ఆక్సిజన్ ను మనకు అందిస్తున్నాయని తెలిపారు. ఆక్సిజన్ ను పీల్చుకొని మనం ఆరోగ్యంగా జీవిస్తున్నామని అందుకే మన ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం వలన ఆనందంగా ప్రశాంత వాతావరణంలో జీవించవచ్చని కాబట్టి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా చేపట్టాలని వారు కోరారు. కావున ప్రతి ఒక్కరు వాతావరణ మార్పుల దృశ్య మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, గ్రామ దీపికలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం





**కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కల నెరవేర్చింది**

**రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే**

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతిలబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పిందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరై నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ కారం సుధీర్,గాడి తిరుపతిరెడ్డి, సురభి రాజేష్,సెనగపాటి రవి, అశ్వారావుపేట నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, బుక్యపత్తిలాల్, మీడియం బుల్లబ్బాయి, పాలకుర్తి రవి, పరిషక ప్రసాద్, ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోయం నాగరాజు, అధికారులు ఎమ్మార్వో గన్యా నాయక్ ఏవో అరుణ్ బాబు ఆర్ఐలు బద్రు నాయక్ సత్యవతి ఎంపీడీవో ఎస్ వి సత్యనారాయణ,మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కినేని వెంకట దుర్గారావు మాతృమూర్తి మృతి

**నివాళులర్పించిన కాపు సీతాలక్ష్మి**





**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రముఖ సీనియర్ న్యాయవాది లక్కినేని వెంకట దుర్గారావు మాతృమూర్తి లక్కినేని వెంకట సుబ్బమ్మ (బేబీ) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి వెంకటసుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, అమన్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరతను అరికట్టాలి : పోతినేని సుదర్శన్ రావు

**కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎరువులు కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులు దేనని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శనివారం స్థానిక మంచి కంటి భవన్ లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న యూరియా కొరత ఏర్పడిందని దీనిపై అధికారులు తక్షణం స్పందించి రైతులకి అందుబాటు తేవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సొసైటీల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తున్నారని ఇది ఎలా సరిపోతుందని ఆయన అన్నారు. జిల్లాలో అన్ని మండలాలు ఏజెన్సీ మండలాలుగా కొనసాగుతున్నాయి పట్టా పాస్ పుస్తకాలు రైతులకి అందరికీ అందుబాటులో లేవు కౌవులు రైతులకు పట్టా హక్కులు లేవు ఈ నేపథ్యంలో సేద్యం చేస్తున్న రైతులకు యూరియాను ఎలా సప్లై చేస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు కాంప్లెక్స్ ఎరువులతోపాటు యూరియాను సమృద్ధిగా అన్ని సొసైటీలో అందుబాటులో ఉంచి సేద్యం లో ఉన్న ప్రతి రైతుకి అందించాలని




ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన యూరియాను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తెప్పించాలని లేకుంటే ఈ సంవత్సరం ఏరుల కొరతతో పంటలు దిగుబడి అయ్యే అవకాశం లేదని ఆయన అన్నారు. యూరియా పంపిణీలో రాజకీయాలకు సంబంధం లేకుండా అందరికీ సమానంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొద్ది మంది పలుకుబడి కలిగిన రైతులకు రాజకీయ నాయకులకు ఎక్కువ సంఖ్యలో యూరియా కంపెనీ చేస్తున్నట్లు కనిపిస్తుందని దీన్ని జిల్లా అధికారులు అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కున్సోద్ ధర్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఊకంటి రవికుమార్, బల్లి సత్యనారాయణ, సాంబశివరావు, తిరుపతిరావు, కనకరత్నం, భూక్య శంకర్, తులసి రామ్, బొల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమివ్వనున్న పెద్దమ్మతల్లి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో "ఆషాడమాసం" సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తులు, దాతల సహకారంతో వివిధ రకాల పండ్లు, కూరగాయాలతో అమ్మవారిని "శ్రీ శాఖాంబరిదేవి రూపంలో అలంకరణ" చేయడం జరుగుతున్నది.ఈ సంవత్సరం ఈనెల 20న భక్తులకు శాఖాంబరిదేవిరూపంలో ఎంతో వైభవముగా అమ్మవారు దర్శనమివ్వనున్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు.ప్రతి సంవత్సరం వలె ఆషాడమాసంలో అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుచున్నది.ఈ సంవత్సరం కూడా వివిధ రకాల పండ్లు, కూరగాయాలతో అమ్మవారిని అలంకరించి అర్చకులచే పూజలు నిర్వహించబడును. కావున, అమ్మవారి అలంకరణకు అవసరమైన పండ్లు, కూరగాయాలు భక్తులు అందచేసి అమ్మవారి దర్శించుకోవలసినదిగా కోరారు.

# ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా నిమ్మటూరి లచ్చయ్య,కాతిరాజు శివకృష్ణ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని పాపకొల్లు ఆటో అడ్డ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆటో అడ్డ ఏఐటియుసి నూతన అధ్యక్షుడిగా నిమ్మటూరి లచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా కాతిరాజు శివకృష్ణ ను అడ్డా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గార్లపాటి వీరభద్రం, కోశాధికారిగా మోదుగు దానియేలు, సలహాదారులుగా ఎస్కె బుడెన్, పానుగంటి మహేష్, కనకపుడి నరసింహారావు, ధర్మ, సుందర్రావు,చిరంజీవి, కిలారి నరేష్, లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఏడాదికి రూ 12వేలు కార్మికులకు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# పిఆర్టియు టిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నిక




అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పుల్లారావు, సర్దార్ వల్లభ్ పటేల్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయుల సంఘ సమావేశం శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. పిఆర్టియు టిఎస్ మండల సమావేశంలో మండల నూతన అధ్యక్షులుగా కాకర్ల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బి పుల్లారావును, మండల ప్రధాన కార్యదర్శిగా జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సర్దార్ వల్లభ్ పటేల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల గౌరవాధ్యక్షులుగా సిహెచ్ యుగంధర్,అసోసియేటివ్ అధ్యక్షులుగా దేవేందర్ లను ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పిఆర్సి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొన్న పలు సమస్యలను పిఆర్టియు సంఘం సాధించిందని పుల్లారావు, సర్దార్ వల్లభ్ పటేల్ గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య,ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, జిల్లా,రాష్ట్ర బాధ్యులు సాల్మన్ రాజు, హరిలాల్, వెంకటరమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

**లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ అధికారి నర్మద హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మొక్కలు నాటడం వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలకు చెట్లు నాటడం వాటి ప్రయోజనాలు ప్రాముఖ్యత పిల్లలకు తెలుస్తాయని తల్లిదండ్రులు తెలియజేశారు. పిల్లల చేత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల




కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ అనిల్, డీన్ రామ బ్రహ్మం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రేగాను పరామర్శించిన టిఆర్ఎస్ మండల నాయకులు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవలే మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాతృమూర్తి స్వర్గస్తులయ్యారు. మాతృ వియోగంతో ఉన్న రేగాను శనివారం టిఆర్ఎస్ మండల నాయకులు కరకగూడెంలోని రేగా స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రేగా మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే రేగా కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు సయ్యద్ ఆరిఫ్, ఆళ్లపల్లి మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా, మహమ్మద్ ఆదం, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కేజీబీవీ ప్రత్యేక అధికారి సరోజిని**

**ఆళ్లపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు ఆదివారం నుంచి రెండు రోజులపాటు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి బి. సరోజినీ తెలిపారు. సిఆర్ టీ ఫిజిక్స్, సిఆర్ టీ హిందీ పోస్టులు అదేవిధంగా పిజిసి ఆర్ టి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.